# కాంగ్రెస్‌తోనే మహిళలకు స్వర్ణయుగం



## మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో ఆడవారికి ఉచిత ప్రయాణం..



- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాలకు సముచిత స్థానం
- రాజీవ్ ఆరోగ్యశ్రీ పెంపుతో అందుబాటులోకి కార్పొరేట్ వైద్యం
- కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు
- రాజీవ్ ఆరోగ్య శ్రీ, మహాలక్ష్మి పథకాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్
- పాల్గొన్న నూకల రంగారావు, ఇతర కాంగ్రెస్ నాయకులు..

**కొత్తగూడెం, డిసెంబర్09(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్‌తోనే మహిళలకు స్వర్ణయుగం సాధ్యమని, పదేళ్ల కాలంగా తెలంగాణ ప్రజలు బాధలు పడుతున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని, ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం రూ.10 లక్షలకు పెంచడం వల్ల పేదలందరికి ఉచితంగా కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల రంగారావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీల భాగంగా తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యంతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంపు కార్యక్రమాన్ని శనివారం రామవరంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ప్రారంభించారు. మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి మాతా శిశు ఆరోగ్య కేంద్రం నుండి పల్లె వెలుగు బస్సులో కొత్తగూడెం బస్‌స్టాండ్ వరకు ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నూకాల రంగారావు మాట్లాడుతూ.. 60 ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దివ్యదినమన్నారు. స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేర్చిన సంకల్పం సోనియా గాంధీదని, సోనియమ్మకు నాలుగు కోట్ల ప్రజల తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించచం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచినట్లు చెప్పారు. శనివారం నుండి అమల్లోకి వస్తుందని చెప్పారు. ఈ పథకం అమలు వల్ల నిరుపేద వర్గాల ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి వచ్చిందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 9 ప్రభుత్వ, 4 ప్రైవేట్ ఆసుపత్రుల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి జిల్లాలో 2,93,806 మంది అర్హులున్నారన్నారు. రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచడం వల్ల లబ్ధిదారులకు ఆరోగ్య పరంగా చాలా ఉపయోగకరమవుతుందన్నారు. జిల్లాలో 5 ప్రభుత్వ ఆస్పత్రుల్లో డయాలసిస్ సేవలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. నేటి నుండి విద్యార్థులు, మహిళలు, మహిళా ఉద్యోగులు, ట్రాన్స్ జండర్స్ పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ సర్వీసులల్లో మన రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించడానికి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, ఎంతో వైభవంగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఉచిత రవాణాకు ఏదేని గుర్తింపు కార్డును ప్రయాణంలో ఆర్టీసీ సిబ్బందికి చూపించాలని, మహిళలకు పెద్ద పీట వేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఉచిత రవాణా సౌకర్యం ప్రకటించడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**కొత్తగూడెం, డిసెంబర్09(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలపై నమ్మకం ఉంచి తెలంగాణ ప్రజలు తీర్పు ఇచ్చారని, పదేళ్ల కాలంగా తెలంగాణ ప్రజలు బాధలు పడుతున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్నారు. 60 ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దివ్యదినం రాష్ట్రమిచ్చిన సోనియమ్మ జన్మదినం అన్నారు. విద్యార్థుల ఆత్మబలిదానాలకు చలించిపోయి ప్రత్యేక రాష్ట్రం అవసరం ఎందుకో గమనించి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన తెలంగాణ ప్రధాత మన తెలంగాణ తల్లి సోనియా గాంధీ తెలంగాణ చరిత్రలో పేరు సువర్ణాక్షర లిఖితమన్నారు. స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేర్చిన సంకల్పం మీ సొంతం అన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన తెలంగాణ తల్లి సోనియమ్మకు నాలుగు కోట్ల ప్రజల తరపున



హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు జేబీ శౌరి, పినపాక ఎల్‌డిఎం కోఆర్డినేటర్ మోతుకూరి ధర్మారావు, కొత్తగూడెం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి గౌసుద్దీన్, ఎన్ఎస్‌యుఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్, కొత్తగూడెం టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉస్మాన్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దావూద్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు షబానా, సాయి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలూరి రాందాస్, లక్ష్మణ్, కొంటె శ్రీను, పెగడ బిక్షపతి, సాంగు యాలాద్రి, జమ్మల రాజశేఖర్, ఏర్పుల సురేష్, గాండ్ల సురేష్, నరసింహ, యువజన నాయకులు, అరుణ్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**కొత్తగూడెం, డిసెంబర్09(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లోని బస్టాండ్ సెంటర్లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సోనియా గాంధీ 78వ జయంతి కార్యక్రమం చుంచుపల్లి మండల అధ్యక్షుడు అంతోటి పాల్ అధ్యక్షణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జిఎం ఆనందరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మహిళ నాయకురాలు జరిన, మైనార్టీ నాయకులు ఫైరుద్దీన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరబాబు, ధనరాజ్, కుంతి రామచందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు, కుమార్, గుండా రమేష్, అంబేద్కర్ రజని, కోటేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు, చుంచుపల్లి మండలం బిసి నాయకులు డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.